

కొల్చారం: వరిగుంతంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న సునీతారెడ్డి కోడలు కీర్తిరెడ్డి, జడ్పీటీసీ మేఘమాల



చిలిపిచెడ్: ఫైజాబాద్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తున్న సునీతారెడ్డి కోడలు రుత్వికరెడ్డి, ఎంపీపీ వినోదాదుర్గారెడ్డి

# సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపిద్దాం

- ఇంటింటి ప్రచారంలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి
- ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- ఇంటింటి ప్రచారంలో సునీతాలక్ష్మారెడ్డి కోడళ్లు రుత్వికరెడ్డి, కీర్తి రెడ్డి
- గ్రామ గ్రామాన ఉదయం, సాయంత్రం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

వెల్దుర్తి/నర్సాపూర్/కొల్చారం/చిలిపిచెడ్, నవంబర్ 21: నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దామని సునీతారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈమేరకు మంగళవారం వెల్దుర్తి, మాసాయిపేట మండలాల పరిధిలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఇంటింటీ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతున్నారు. మాసాయిపేట మండలంలోని రామంతాపూర్‌తండాలో సునీతాలక్ష్మారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు శ్రీనునాయక్ తండాల్లోని యువకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్ఎస్ పార్టీకే ఉందని, ప్రచారానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమ పూర్తి మద్దతు తెలుపుతున్నారని, ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. ఎన్నికల్లో అందరం సమన్వయంతో ముందుకు సాగాలని, తొమ్మిదిన్నర ఏండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వెల్దుర్తి ఎంపీటీసీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, వెంకటేశం, రమేశ్, మల్లేశతో పాటు పలువురు నాయకులు, శెట్‌పల్లిలో నాయకులు పడిగె నర్సింలు, సిద్ధిరాములు, బాలేశ్, గ్రామ నాయకులు, ప్రజలతో కలిసి గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు.



నర్సాపూర్ మున్సిపల్ 15వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న కౌన్సిలర్ లలితాభిక్షపతి

☛ చిలిపిచెడ్ మండలంలోని ఫైజాబాద్‌లో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించాలంటూ ఆమె చిన్నకోడలు రుత్వికరెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో వివరాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. కారు గుర్తుకు ఓటేసి సునీతారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వినోద దుర్గారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్‌చైర్మన్ రాంచెంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మీదుర్గారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు మనోహర నరసింహారెడ్డి, కవితా ముకుందరెడ్డి, ఫైజాబాద్ ఎంపీటీసీ మల్లమ్మ సంగగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు షఫీ, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు సయ్యద్ హుస్సేన్, నాయకులు విఠల్, జైపాల్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

☛ తెలంగాణ ప్రభుత్వ అమలు సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ.. మీ ఓటు కారు గుర్తుకే అంటూ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మరంగా కొల్చారం మండలంలో మంగళవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కొల్చారం మండలం వరిగుంతంలో నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి విజయం కోసం సునీతారెడ్డి కోడలు కీర్తిరెడ్డి, జడ్పీటీసీ మేఘమాల, స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి బుధవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా సునీతారెడ్డికి అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలు తెలుసని, కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి సునీతమ్మను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోశ్‌రావు, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ అరిగె రమేశ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వేమారెడ్డి, యాదగిరి, నర్సింహులు, ఎండీ సాజిద్‌ఖాన్, వడ్ల శ్రీనివాస్, ఆది లక్ష్మయ్య, మండల గౌడ సంఘం అధ్యక్షుడు వెంకట్‌గౌడ్, మాజీ సర్పంచులు శ్రీధర్‌గౌడ్, నీరుడి లక్ష్మయ్య, విజయ్‌కుమార్, సోమ నర్సింహులు, రవీందర్, ఆత్మ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయిలు తదితరులు పాల్గొన్నారు.

☛ నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా నర్సాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతున్నది. నర్సాపూర్ మున్సిపల్ 15వ వార్డులో కౌన్సిలర్ లలితాభిక్షపతి ఆధ్వర్యంలో సునీతాలక్ష్మారెడ్డి తరుపున మంగళవారం గడపగడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



వెల్దుర్తి: రామంతాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న సునీతారెడ్డి కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి



వెల్దుర్తిలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు

## కుష్టును నిర్మూలిద్దాం



అవగాహన కల్పిస్తున్న డా. హరిప్రియ

రామాయంపేట, నవంబర్ 21: కుష్టు నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డి.ధర్మారం వైద్యురాలు డాక్టర్ హరిప్రియ పేర్కొన్నారు. మంగళవారం రామాయంపేట మండలం డి.ధర్మారం పీహెచ్‌సీ, రామాయంపేట సీహెచ్‌సీల్లో కుష్టు నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో ర్యాలీలు నిర్వహించారు.

## ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ రాజీనామా చేయాలి

- కొల్చారం బీఆర్ఎస్ గ్రామ శాఖ డిమాండ్

కొల్చారం, నవంబర్ 21: కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఒకరిద్దరు నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని కొల్చారం బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌గౌడ్, నాయకులు ముత్యం ప్రవీణ్‌కుమార్ గుప్తా, పల్వంచ అరుణ కృష్ణాగౌడ్ అన్నారు. మదన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక పదవులను అనుభవించి వాటితో పాటు సంక్షేమ పథకాలైన సబ్సిడీ ట్రాక్టర్, ప్రజలకు వేయాల్సిన బోరు బావిని తన ఇంటి వద్ద వేసుకుని ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, సునీతారెడ్డి గెలుపు ఖాయమన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాంద్ర వెంకటేశం, యువత అధ్యక్షుడు వనమాల శ్రీధర్, ము త్యం అనిల్‌కుమార్, చౌరిగారి భద్ర ప్రవీణ్, మాజీ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ, ఆంజనేయిలు, సతీశ్, శ్రీనివాస్, దుర్గయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ అర్బన్ పార్కు వద్ద అందాలను వీక్షిస్తున్న హిమాచల్‌ప్రదేశ్ అటవీ శాఖ అధికారులు

## అర్బన్ పార్కు అందాలు అద్భుతం

నర్సాపూర్, నవంబర్21: అర్బన్ పార్కు అందాలు అద్భుతంగా ఉన్నాయని హిమాచల్‌ప్రదేశ్ అటవీ శాఖ సిబ్బంది ప్రశంసలు కురిపించారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ శివారులోని అటవీ ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును హిమాచల్‌ప్రదేశ్ అటవీ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు వారికి పార్కులో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, కట్టడాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను చూసి నిర్వహణ బాగుందని కితాబిచ్చారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో రవిప్రసాద్, సీసీఎఫ్ సైదులు, ఎఫ్ఆర్‌వో అంబర్‌సింగ్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



నవీన్ మిట్టల్ దంపతులను సత్కరిస్తున్న ఆలయ చైర్మన్, ఈవో

## దుర్గామాత సన్నిధిలో నవీన్ మిట్టల్

పాపన్నపేట, నవంబర్ 21: ఏడుపాయల వనదుర్గా భవానీ మాతను ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ దంపతులు మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ చైర్మన్ సతెల్లి బాలాగౌడ్, కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి, సిబ్బంది పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ చైర్మన్, ఈవో వారికి శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పూజారులు, సిబ్బంది సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి

## బీఆర్ఎస్‌తోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 21: మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని పీఆర్టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలేమిటో తనకు తెలుసని, వాటిని పరిష్కారించేంది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కొనియాడారు. పద్మాదేవేందర్‌రెడ్డికి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులు సంపూర్ణ మద్దతునిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్, కౌన్సిలర్ కిశోర్, లింగారెడ్డి పాల్గొన్నారు.

## ఓటరు స్లిప్పులు పంపిణీ చేయాలి

మెదక్ రూరల్, నవంబర్ 21: ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటరు గైడ్, సీ–విజిల్ కరపత్రాలు ఇంటింటికీ అందించాలని మెదక్ తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మెదక్ మండలంలోని మంబోజిపల్లి, రాయిన్‌పల్లి, పాతురులో పలు గ్రామాల్లో బీఎల్‌వోలు స్లిప్పులు, ఓటరు గైడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ సీ–విజల్, టోల్ ఫ్రీ నంబర్ 1950పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల్లో జరిగే అక్రమాలపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం రూపొందించిన సీ–విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చుని సూచించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.